www.prajasakti.com
ప్రజాశక్తి
బుధవారం 24 జనవరి 2024



క్యాట్ ఒలంపియాడ్‌లో శ్రీచైతన్య విద్యార్థుల ప్రభంజనం

ప్రజాశక్తి-రాజంపేట అర్బన్

క్యాట్ ఒలంపియాడ్‌లో శ్రీచైతన్య విద్యార్థులు ప్రభంజనం సృష్టించారని ప్రిన్సిపల్ ఆకేపాటి సుధాకర్‌రెడ్డి తెలిపారు. జాతీయ స్థాయిలో నిర్వహించిన నాలెడ్జ్ అసెస్మెంట్ టెస్ట్-2 పరీక్షలో 179 మంది విద్యార్థులు ఉత్తీర్ణులయ్యారని, వీరిలో పదిమంది విద్యార్థులు నగదు బహుమతి, మిగిలిన విద్యార్థులు బంగారు పతకాలు, సర్టిఫికెట్లు అందుకున్నట్లు పేర్కొన్నారు. ప్రతిభ చాటిన విద్యార్థులను పాఠశాల ఉపాధ్యాయ బృందం అభినందించారు. కార్యక్రమంలో ఏజిఎం రమణయ్య, జోనల్ కో-ఆర్డినేటర్ కుటుంబరావు, అకడమిక్ డీన్ వెంకటసుబ్బయ్య, సి బ్యాచ్ ఇన్‌ఛార్జి శ్రీనివాసులు, వైస్ ప్రిన్సిపల్ అనూష, ప్రీ ప్రైమరీ ఇన్‌చార్జి కస్తూరి భాయి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



ప్రతిభచాటిన విద్యార్థులతో ఉపాధ్యాయ బృందం

'వైఎస్ఆర్ ఆసరా' మహిళలకు బాసట

- లబ్ధిదారులకు చెక్కుల పంపిణీలో జెసి ఫర్మాన్ అహ్మద్‌ఖాన్



లబ్ధిదారులకు చెక్కును అందజేస్తున్న జెసి ఫర్మాన్ అహ్మద్‌ఖాన్

ప్రజాశక్తి-రాయచోటి

ప్రభుత్వం అమలు చేస్తున్న వైఎస్ఆర్ ఆసరా పథకం లక్షలాది మంది స్వయం సహాయక సంఘాల మహిళల జీవితాలకు బాసటగా నిలిచిందని జాయింట్ కలెక్టర్ ఫర్మాన్ అహ్మద్‌ఖాన్ పేర్కొన్నారు. మంగళవారం అనంతపురం జిల్లా ఉరవకొండ బహిరంగ సభ నుండి 4వ విడత వైఎస్సార్ ఆసరా పథకం ఆర్థిక సాయం మొత్తాన్ని ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి బటన్ నొక్కి ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి స్థానిక కలెక్టరేట్ విసి హాలు నుండి జెసి ఫర్మాన్ అహ్మద్‌ఖాన్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి మాట్లాడుతూ మహిళలకు ఇచ్చిన మాట ప్రకారం 11.04.2019 నాటికి పొదుపు సంఘాల మహిళల బ్యాంకుల్లో బకాయి పడిన రుణ మొత్తాన్ని వైఎస్ఆర్ ఆసరా పథకం ద్వారా ప్రభుత్వమే 4 విడతలుగా వారి పొదుపు సంఘాల ఖాతాలకు జమ చేసే 4వ విడత ఆర్థిక సహాయాన్ని ఈ రోజు విడుదల చేశామని పేర్కొన్నారు. ముఖ్యమంత్రి విసి ముగిసిన అనంతరం 4వ విడత వైఎస్ఆర్ ఆసరా పథకం ద్వారా జిల్లాలోని 24,948 స్వయం సహాయక సంఘాలకు చెందిన 2,34,520 మంది మహిళలకు మంజూరైన రూ.223.11 కోట్ల మెగా చెక్కును జాయింట్ కలెక్టర్ లబ్ధిదారులకు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర మహిళల ఆర్థిక స్వావలంబన దిశగా అడుగులు వేయాలన్నదే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని పేర్కొన్నారు. వైఎస్ఆర్ ఆసరా ద్వారా అందించే ఆర్థిక సాయం స్వయం సహాయక సంఘాల మహిళల జీవితాల్లో వెలుగులు నింపుతోందని తెలిపారు. ఈ సాయం పొదుపు సంఘాల మహిళల జీవనోపాధికి బాటలు వేసి వారి ఆర్థిక ప్రగతికి ఆసరాగా నిలుస్తోందన్నారు. కార్యక్రమంలో డిఆర్‌డిఎ పీడీ సత్యనారాయణ, మహిళా సంఘాల లబ్ధిదారులు, తదితరులు హాజరయ్యారు.

'రక్తదానం ప్రాణదానంతో సమానం'

ప్రజాశక్తి-మదనపల్లి

రక్తదానం ప్రాణదానంతో సమానమని మిట్స్ డైరెక్టర్ నాదేళ్ల ద్వారకనాథ్ అన్నారు. మంగళవారం మిట్స్ కాలేజ్, లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం, కంటి పరీక్షల కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రక్తదానం చేయడం ప్రతి ఒక్కరి బాధ్యత, అవసరమన్నారు. రక్తదానం అనేది ఒకరి ప్రాణాలను రక్షించడంలో సహాయపడే గొప్పదానమని తెలిపారు. ఇదొక నిస్వార్థమైన చర్య, సమాజంలోని ప్రతి పౌరుడి బాధ్యత కూడా. రక్తదానం చేయడంలోనూ దాతలు సురక్షితమైన రక్తాన్నే దానం చేయాలన్నారు. అందువల్ల రక్తదానం చేసేందుకు అర్హులైన వారి సంఖ్య చాలా తక్కువ ఉంటుందన్నారు. గణాంకాల ప్రకారం. మన దేశంలో ఆసుపత్రిలో చేరే ప్రతి ఏడుగురిలో ఒకరికి రక్తం అవసరం అవుతుందని చెప్పారు. అర్హులైన వారిలో కేవలం 10 శాతం కంటే తక్కువ మంది మాత్రమే ఏటా రక్తదానం చేస్తున్నామన్నారు. కొందరు తాము రక్తదానం చేస్తే తమ ఆరోగ్యానికి ఏదైనా హాని ఉండొచ్చు అనే భయంతో వెనకడుగు వేస్తున్నారని పేర్కొన్నారు. వాస్తవానికి రక్తదానం చేయడం వలన వారు వేరొకరికి ప్రాణం పోయడంలో సహాపడటమే కాకుండా రక్తదాతకు కూడా పలు రకాల ఆరోగ్య ప్రయోజనాలు ఉంటాయని తెలిపారు. విద్యార్థులు ఎంతో ఆసక్తితో ఈ కార్యక్రమంలో పాల్గొన్నారన్నారు. సుమారు 120 మంది రక్త దానం చేశారు. కార్యక్రమంలో భాస్కరాచారి, లయన్స్ క్లబ్ ప్రెసిడెంట్ గౌతమ్, మహేష్, డాక్టర్ నివేదిత, డాక్టర్ అమరావతి, వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ రామనాథన్, డాక్టర్ తులసి రామ్ నాయుడు, డాక్టర్ చెన్నయ్య, ఎన్ఎస్ఎస్ కో-ఆర్డినేటర్ రాజేష్, విద్యార్థులు పాల్గొన్నారు.



రక్తదాన కార్యక్రమాన్ని పరిశీలిస్తున్న ప్రిన్సిపల్, లయన్స్‌క్లబ్ అధ్యక్షులు

నిర్బంధాన్ని ఎదిరించి కోర్కెలు సాధించుకున్న అంగన్వాడీలు

- సిపిఎం జిల్లా కార్యదర్శి పి.శ్రీనివాసులు

ప్రజాశక్తి-రాయచోటి టౌన్

అంగన్వాడీ ఉద్యోగులు 42 రోజులుగా మొక్కవోని పట్టుదలతో ప్రభుత్వ నిర్బంధాన్ని, కుయుక్తులను సైతం ఎదుర్కొని సమ్మెను జయప్రదం చేసి, తమ కోర్కెలు సాధించుకున్నందుకు సిపిఎం జిల్లా కమిటీ అభినందనలు తెలియజేస్తోందని ఆ పార్టీ జిల్లా కార్యదర్శి పి.శ్రీనివాసులు పేర్కొన్నారు. ఈ మేరకు మంగళవారం ఆయన ఒక ప్రకటన విడుదల చేశారు. ముఖ్యమంత్రి ఇచ్చిన హామీని అమలు జరపమని 42 రోజులుగా సమ్మె చేసిన కాలంలో ప్రభుత్వం నుండి అనేక విధాలుగా అంగన్వాడీలు నిర్బంధాన్ని ఎదుర్కొన్నారన్నారు. అంగన్వాడీ కేంద్రాల తాళాలు పగలగొట్టించిన ప్రభుత్వం అభాసు పాలయ్యిందని విమర్శించారు. ప్రభుత్వ చర్యలను నిరసించి అంగన్వాడీ ఉద్యోగులకు ప్రజలు, లబ్ధిదారులు అండగా నిలబడ్డారన్నారు. కలెక్టర్లు నోటీసులిచ్చినా అంగన్వాడీలు బెదరలేదని, తిరిగి సమాధానమిచ్చారని, ఎస్మాను ధిక్కరించి నిలబడ్డారని, ఉద్యోగాలు పీకివేస్తామని, కొత్త రిక్రూట్మెంట్ చేసుకుంటామని నోటీసులిచ్చి, భయపెట్టి, బెదిరించినా అంగన్వాడీలు లొంగలేదని కొనియాడారు. జగనన్న చెప్పుకోవాలని విజయవాడ బయలుదేరిన అంగన్‌వాడీలపై పోలీసులను ఉసిగొల్పి ప్రభుత్వం దాడులకు దిగబడిందని, విజయవాడ ధర్నాచౌక్ శిబిరంలో మహిళలని చూడకుండా అర్థరాత్రి చీకటిలో, మగపోలీసులతో నానా భీభత్సం సృష్టించి అరెస్టులు చేసి, 200 కిలోమీటర్ల వరకు తీసుకెళ్లి నడిరోడ్డుపై వదిలివేసి, చివరకు యూనియన్ లేకుండా చేయాలని రకరకాల కుయుక్తులు పన్నడం దుర్మార్గమని పేర్కొన్నారు. ఎన్నిరకాల నిర్బంధాలను, ప్రభుత్వ కుయుక్తులను సంఘం అండతో ఉమ్మడిగా ఉద్యోగులంతా ఒక్కటై ఎదిరించడం అభినందనీయమన్నారు. కార్మికుల ఐక్యత, ఇతర సంఘాల, రంగాల కార్మికుల సంఘీబావం, ప్రజల మద్దతు అవసరమని అంగన్వాడీ సమ్మె తెలియజేస్తున్నదన్నారు. సమ్మెకు మద్దతు తెలియజేసిన ప్రజా నీకానికి ధన్యవాదాలు తెలియజేశారు. ప్రభుత్వం జీతాలు పెంచడానికి అంగీకరించి అంగన్వాడీ సంఘాలతో ఒప్పందం చేయడం హర్షణీయమన్నారు. అంగీకరించిన అంశాల అమలుకు ప్రభుత్వం తక్షణం చర్యలు తీసుకోవాలని, ఎటువంటి కక్షసాధింపులకు పాల్పడకుండా ఉద్యోగుల హక్కులను గౌరవించాలని కోరారు.

ప్రజా సమస్యల పరిష్కారమే ధ్యేయం : ఎంపిపి

- సమావేశానికి గైర్హాజరైన అధికారులపై ఆగ్రహం

ప్రజాశక్తి-పుల్లంపేట

ప్రజా సమస్యల పరిష్కారమే ధ్యేయంగా మండల సర్వసభ్య సమావేశం నిర్వహించినట్లు ఎంపిపి ముద్దాబాబుల్‌రెడ్డి పేర్కొన్నారు. మండల కేంద్రంలోని ఎంపిడిఒ కార్యాలయంలో ఎంపిపి ఆధ్వర్యంలో మంగళవారం మండల సర్వసభ్య సమావేశం నిర్వహించారు. మండల సర్వసభ్య సమావేశంపై అధికారులకు ముందుగానే తెలిపినా సమావేశానికి గైర్హాజర్ కావడం పట్ల ఎంపిపి తీవ్ర అసహనం వ్యక్తం చేశారు. ఇదే విధంగా మరోసారి జరిగితే హాజరుకాని అధికారుల జాబితాను కలెక్టర్‌కు పంపిస్తామని చెప్పారు. అనంతంపల్లి, జాగువారిపల్లి తదితర గ్రామాలలో నీటి సమస్య ఉందని తన దృష్టికి వచ్చిందని తక్షణమే ఆర్‌డబ్ల్యూఎస్ అధికారులు గ్రామానికి వెళ్లి పైపులైను, మోటారు రిపేరు తదితర సమస్యలను గుర్తించి తమ దృష్టికి తీసుకుని వస్తే మండల గ్రాంట్‌లో తీసి ఇచ్చేందుకు సిద్దంగా ఉన్నామని అధికారులకు తెలిపారు. మండలంలో విద్యుత్, నీటి సమస్య ఉండకూడదని విద్యుత్, ఆర్డబ్ల్యూఎస్ అధికారులను ఆదేశించారు. కస్తూరిబా గాంధీ పాఠశాల ఆవరణంలో గుంతల పూడ్చివేతకు సంబంధించి సమస్యను మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, కలెక్టర్ దృష్టికి తీసుకపోయిన వెంటనే రూ.20లక్షలు నిధులు మంజూరు చేయించారని తెలిపారు. వచ్చేది వేసవికాలం కాబట్టి మండల వ్యాప్తంగా ఏ గ్రామంలోనైనా నీటి ఎద్దడి లేకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని ఆర్డబ్ల్యూఎస్ అధికారులను ఆదేశించారు. అప్పయ్యరాజుపేట గ్రామ పంచాయతీకి ఉపాధిహామీ నుంచి రెండు లక్షలు గడపగడపకు కార్యక్రమంలో ప్రభుత్వం విడుదల చేసిన రూ.20 లక్షలు విడుదల అయ్యిందని పంచాయతీ కార్యదర్శి ముత్తయ్య తెలిపారు. ఎంపిపి నిధుల కింద ప్రహ, గ్రామంలో నీటి నిల్వ సమస్య పరిష్కారం కోసం పైప్‌లైన్ ఏర్పాటుకు రూ.3లక్షలు కేటాయించినట్లు తెలిపారు. విద్యుత్ అధికారి మాట్లాడుతూ ప్రతి గ్రామానికి 100 కెవి ట్రాన్స్‌ఫార్మర్, త్రిఫేస్ విద్యుత్ కనెక్షన్ ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. సమావేశంలో జడ్‌పిటిసి రామనాథం, వైస్ ఎంపిపి జయశంకర్ నాయుడు, ఎంపిడిఒ రఘురాం, పుల్లంపేట సర్పంచ్ ఆకేపాటి శ్రీనివాసులురెడ్డి, ఎంఇఒ చక్రధర్ రాజు, ఎఒ కృష్ణ చైతన్య, విద్యుత్, ఆర్‌డబ్ల్యుఎస్, హౌసింగ్, మైనింగ్ అధికారులు, అంగన్వాడీ సూపర్వైజర్లు, సచివాలయ సిబ్బంది, సర్పంచ్‌లు, ఎంపిటిసిలు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న ఎంపిపి బాబుల్‌రెడ్డి



రైతులకు అవగాహన కల్పిస్తున్న వ్యవసాయ అధికారి సురేష్‌బాబు

మామిడిలో యాజమాన్య పద్ధతులు తప్పనిసరి

ప్రజాశక్తి-నందలూరు

మామిడి పెంపకంలో సమగ్ర యాజమాన్య పద్ధతులు పాటించడం వల్ల అధిక దిగుబడులు పొందవచ్చని రాజంపేట ఉద్యానశాఖ అధికారి జి.సురేష్‌బాబు పేర్కొన్నారు. నల్లతిమ్మాయిపల్లి, ఎర్రచెరువుపల్లి రైతు భరోసా కేంద్రాల పరిధిలో మామిడిసాగు చేస్తున్న రైతులకు పూత, పిందె దశలో తీసుకోవాల్సిన జాగ్రత్తలపై శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మామిడిలో పూత రాని తోటలలో పూ మొగ్గలు ఉత్తేజపరిచి పూత రావడానికి, ఆడపూల శాతం పెరగడానికి పొటాషియం నైట్రేట్ 13.0.45ను 10గ్రాములు, ఫార్ములా 4 లేదా ఆర్కా మ్యాంగో స్పెషల్ 5 గ్రాములు లీటర్ నీటికి కలిపి పిచికారి చెయ్యాలని తెలిపారు. మామిడికాయ కోత అనంతరం చెట్టులో గాలి వెలుతురు బాగా ప్రసరించేలా కొమ్మ కత్తిరింపులు జరపడం ద్వారా తెనేమంచుపురుగును నివారించ వచ్చు నని సూచించారు. తేనెమంచి పురుగు ఉధృతి అధికంగా ఉన్నప్పుడు బుప్రోఫూజిన్ంఅసిపేట్ 1గ్రాము లేదా పైమెట్రోజన్ 0.6గ్రాములు లీటర్ నీటికి కలిపి పిచికారి చేయాలని తెలిపారు. పూత ,పిందె రాలకుండా ప్లానోఫిక్స్ 0.2 మి.లి లీటర్ నీటికి కలిపి పిచికారి చెయ్యలని అన్నారు. తెల్ల పూత దశలో ఉన్నప్పుడు ఎటువంటి మందులు పిచికారి చేయరాదని పేర్కొన్నారు. ఫ్రుట్ కవర్స్ వినియోగించడం వల్ల మంచి నాణ్యతతో కూడిన పండ్లను ఎగుమతి చేసుకుని అధిక లాభాలను పొందే అవకాశం ఉందని పేర్కొన్నారు. కార్యక్రమంలో ఆర్‌బికె సిబ్బంది వరుణ్ కుమార్, కావ్య, రైతులు పాల్గొన్నారు.

అక్రమ కట్టడాలను అడ్డుకున్న విఆర్‌ఒ

ప్రజాశక్తి- రైల్వేకోడూరు

మండలంలోని రాఘవరాజుపురం గ్రామ పంచాయతీలోని గంగరాజపురం సమీపంలోని ప్రధానరహదారి ప్రక్కన వంక పరంబోకు ప్రభుత్వభూమిలో గంగరాజపురం గ్రామానికి చెందిన కొందరు ఆక్రమిం చుకుని అక్రమ కట్టడాలు చేపట్టారు. ఆ గ్రామంలోని ప్రజలకు ఫిర్యాదు మేరకు విఆర్‌ఒ నిరంజన్ కట్టడాలు చేపట్టిన ప్రాంతానికి వెళ్ళి పరిశీలిం చారు. నిర్మాణదారులు తమకు 1995లోనే ప్రభుత్వం పట్టాలు ఇచ్చిందని అందుకే కట్టడాలు చేపట్టామని వారు విఆర్‌ఒకు తెలిపారు. ఆధారాలతో తహశీల్దార్‌తో మాట్లాడాలని అంతవరకు పనులు నిలిపివేయాలని చెప్పడంతో కట్టడాలను ఆపేశారు. సర్వే నెంబరు 38-1లో 2.14 ఎకరాల భూమి ఉందని, యేడాదిన్నర క్రితం స్థానిక ప్రజల వినతి మేరకు అధికా రులు రీసర్వే చేయించినట్లు తెలిపారు. అందులో వంక పోరంబోకు భూమి 50 సెంట్లు ఉన్నట్లు అధికారులు గుర్తించారని అన్నారు. మిగిలిన భూమిని రైతులకు పట్టాలు మంజూరు చేశారని రైతులు తెలిపారు. ఈ స్థలం కొంత మేర రోడ్లు భవనాల శాఖ పరిధిలోనికి, మరికొంత ఇరిగేషన్ శాఖ పరిధిలోకి వస్తుందని రెవెన్యూ అధికారులు చెబుతున్నారు. 1995లో పట్టాలు ఇచ్చి ఉంటే ఇంతకాలం ఏమి చేశారని పోరంబోకు స్థలం ప్రధాన రహదారికి పక్కనే ఉండడంతో విలువ కోట్లలో ఉంటుందని గ్రామస్తులు పేర్కొన్నారు.



అక్రమ నిర్మాణాలను నిలిపివేస్తున్న విఆర్‌ఒ



వాటర్ ప్యూరిఫైయర్‌ను వితరణ అందిస్తున్న జైచంద్రారెడ్డి

పాఠశాలకు వాటర్ ప్యూరిఫైయర్ వితరణ

ప్రజాశక్తి-గుర్రంకొండ : మండలంలోని తరిగొండ ఇరగన్న గారిపల్లికి చెందిన మురళి బెంగళూరులో సాఫ్ట్‌వేర్ కంపెనీ స్థాపించి ఎమ్‌డిగా వ్యవహ రిస్తున్నారు. ఈ సందర్భంగా స్థానికు గురుకుల పాఠశాలకు వాటర్ ప్యూరిఫైయర్, 255 మంది విద్యార్థులకు దుప్పట్లను వితరణగా అందించారు. మంగళవారం ఆర్‌బికె చైర్మన్ జైచంద్రారెడ్డి ఆధ్వర్యంలో పాఠశాలకు అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు విద్యార్థి దశ నుంచే క్రమశిక్షణ రాణించి ఉన్నతమైన చదువులు చదువుకొని తల్లిదండ్రులుకు, ఉపాధ్యాయులకు మంచి పేరు తీసుకరావాలని ఆకాంక్షించారు. గురుకులం అంటే క్రమశిక్షణకు మారు పేరునని గురుకుల పాఠశాలలో చదివిన విద్యార్థులు అనేక మహోన్నత దశలలో ఉన్నారని అన్నారు. కార్యక్రమంలో మండల ప్రత్యేక ఆహ్వానితుడు యోగేంద్ర, ఎంఇఒ సురేంద్రబాబు, తహశీల్దార్ ఖాజాబీ, ఎస్ఐ దిలీప్, మాజీ సర్పంచ్ జమీర్‌అలీ ఖాన్, సింగల్ విండో చైర్మన్ నక్కాచంద్రశేఖర్, సుధీర్‌రెడ్డి , వెంకటేష్, పవన్‌కుమార్‌రెడ్డి, ఇన్‌ఛార్జి ప్రిన్సిపల్ సాయిశిరీష, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

జాతీయ పురస్కారాలకు 9 మంది ఎంపిక

ప్రజాశక్తి-పీలేరు: జాతీయ స్థాయి నంది, సేవా రత్న పురస్కారాలకు ఉమ్మడి చిత్తూరు జిల్లా నుంచి నవరత్నాలు ఎంపికయ్యారు. ఈ మేరకు మంగళవారం పురస్కార ప్రధానోత్సవ నిర్వాహకులు, అభిలాష హెల్పింగ్ హ్యాండ్స్ ఆర్గనైజేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు డాక్టర్ ఎస్.సరోజనమ్మ నుంచి రేణిగుంటకు చెందిన ఎంఎ.జబ్బార్ ట్రస్ట్ నిర్వాహకులు, సామాజిక, ధార్మిక, కళారంగ సేవకులు, ప్రోత్సాహకులు డాక్టర్ షేక్ ఫరీద్ బాబా, హసీనాబాను దంపతులు, తిరుపతికి చెందిన ఎఎస్ఐ దిగల ప్రసాద్ రాజు జాతీయ సేవా రత్న పురస్కారాలకు, పీలేరుకు చెందిన అంతర్జాతీయ బహుభాషా నాటక రంగ కళాకారుడు ఖాదర్‌బాష షేక్, లైట్ మ్యూజిక్, జానపద గాయని, మోటివేటర్ గండికోట ప్రమీల, శ్రీనటరాజ కూచిపూడి కళామందిరం నిర్వాహకురాలు, ప్రముఖ నృత్య కళాకారిణి హరితా నగేష్, జర్నలిజం, మాస్ కమ్యూనికేటర్, ఫైన్ ఆర్ట్స్ కమ్యూనికేటర్ డాక్టర్ తుంగ యోగేష్ బాబు, పుంగనూరుకు చెందిన ప్రముఖ గాయని, రచయిత్రి, యాంకర్ ఎస్.స్రవంతి, ఉపాధ్యాయుని, రచయిత్రి కె.గాయత్రి దేవి, గాయకులు ఎం.నారాయణస్వామి నంది పురస్కారాలకు ఎంపికైనట్లు పురస్కార ప్రధానోత్సవ నిర్వాహకులు, అభిలాష హెల్పింగ్ హ్యాండ్స్ ఆర్గనైజేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు ఎస్.సరోజనమ్మ నుంచి ఆహ్వానం అందుకున్నారు. ఈ నెల 27న హైదరాబాదు రవీంద్ర భారతిలో జరిగే అభిలాష హెల్పింగ్ యాడ్స్ ఆర్గనైజేషన్ 4వ వార్షికోత్సవం సందర్భంగా వీరికి జాతీయ సేవా రత్న, నంది పురస్కారాలు అందజేయనున్నారు.

విద్యార్థులకు ట్యాబ్‌లు పంపిణీ

ప్రజాశక్తి-రాజంపేట

మండలంలోని పెద్దకారంపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 8వ తరగతి విద్యార్థులకు ట్యాబ్‌లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో పెద్దకారంపల్లి ఎంపిటిసి నెంబ వరదరాజు, సర్పంచ్ సిహెచ్ వెంకటరాజు, పాఠశాల కమిటీ చైర్మన్ కె.వెంకట్‌రాజు, పాఠశాల ప్రధానోపాధ్యాయులు సంగరాజు సుబ్రహ్మణ్యం రాజు, పాఠశాల ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.



విద్యార్థికి ట్యాబ్ అందజేస్తున్న నాయకులు

వైవీయూలో సెమిస్టర్ పరీక్షలు ప్రారంభం


ప్రజాశక్తి - కడప అర్బన్

యోగి వేమన విశ్వవిద్యాలయం పోస్ట్ గ్రాడ్యుయేషన్ విద్యార్థులకు మూడో సెమిస్టర్ పరీక్షలు మంగళవారం నుంచి ప్రారంభమయ్యాయి. ఎంఎ, ఎంకామ్, ఎంఎస్‌సి, ఎంబిఎ, ఎంపిఇడి, ఎంసిఎ, బిఎఫ్ఎ విద్యార్థులు విశ్వవిద్యాలయ ప్రాంగణంలోని ఆర్ట్స్ బ్లాక్, సైన్స్, గురుకుల బ్లాక్‌లలో పరీక్షలు రాశారు. పరీక్షలను విశ్వవిద్యాలయ ప్రిన్సిపల్స్ రఘునాథ రెడ్డి ఆకస్మికంగా తనిఖీ చేశారు. విద్యార్థుల హాల్ టికెట్లను క్షుణ్ణంగా పరిశీలించారు. విద్యాలయ పరీక్ష నియంత్రణ అధికారి ఆచార్య ఎస్.ఈశ్వర్‌రెడ్డి పరీక్షల ఏర్పాట్లను పర్యవేక్షించారు. పరీక్షల కేంద్రాలను తనిఖీ చేశారు. తొలిరోజు నాన్ కోర్ పరీక్షకు 700 మంది విద్యార్థులు హాజరయ్యారు. బుధవారం నుంచి 900 మంది పరీక్షలు రాయనున్నట్లు ప్రిన్సిపల్ ఎస్.రఘునాధరెడ్డి వెల్లడించారు.

సాహితీ దిగ్గజాలు 'వావిలికొలను', 'రాళ్లపల్లి'

ప్రజాశక్తి - కడప అర్బన్

ఆధునిక కాలంలో సాహిత్యసేవ కోసం జీవితాంతం కృషిచేసి రాయలసీమ సాహితీ దిగ్గజాలు వావిలికొలను సుబ్బారావు, రాళ్లపల్లి అనంతకృష్ణ శర్మ అని సి.పి.బ్రౌన్ భాషా పరిశోధన కేంద్రం సంచాలకులు ఆచార్య టి.రామప్రసాదరెడ్డి పేర్కొన్నారు. యోగి వేమన విశ్వవిద్యాలయం ఆధ్వర్యంలోని సి.పి.బ్రౌన్ భాషా పరిశోధన కేంద్రం సి.కె.సంపత్ కుమార్ పఠన మందిరంలో మంగళవారం ఉదయం ప్రసిద్ధ సాహితీవేత్తలు వావిలికొలను సుబ్బారావు 161వ జయంతిని, రాళ్ళపల్లి అనంతకృష్ణ శర్మ 131వ జయంతిని నిర్వహించారు. కార్యక్రమంలో సి.పి.బ్రౌన్ భాషా పరిశోధన కేంద్రం సంచాలకులు ఆచార్య టి.రామప్రసాద రెడ్డి, పరిశోధన కేంద్రం సిబ్బంది, పాఠకులు కలసి ముందుగా వావిలికొలను సుబ్బారావు, రాళ్ళపల్లి అనంతకృష్ణ శర్మ చిత్రపటాలకు పూలమాలలు సమర్పించి నివాళులర్పించారు. కార్యక్రమంలో సి.పి.బ్రౌన్ భాషా పరిశోధన కేంద్రం జూనియర్ అసిస్టెంట్ ఆర్.వెంకట రమణ, సిబ్బంది సి.నీలకంఠేశ్వర్, పాఠకులు కుమార్, మనోహర్, భాస్కర్ రెడ్డి పాల్గొన్నారు.



రాళ్లపల్లి చిత్రపటానికి నివాళులర్పిస్తున్న గ్రంథాలయ సిబ్బంది



మాట్లాడుతున్న డాక్టర్ సునీత

కెరీర్ గైడెన్స్‌పై అవగాహన అవసరం

ప్రజాశక్తి - కడప : విద్యార్థులు చదువుతోపాటు కెరీర్ గైడెన్స్‌పై అవగాహన పెంపొం దించుకోవాలని, అనుకున్న లక్ష్యాలను సాధించేందుకు ప్రణాళికాబద్ధంగా చదివితే భవిష్యత్తులో ఉన్నత స్థానంలో నిలుస్తారని యోగివేమన విశ్వవిద్యాలయం సహాయ ప్రొఫెసర్ డాక్టర్ సునీత అన్నారు. జిల్లా యువజన సర్వీసుల శాఖ (స్టెప్) ఆధ్వర్యంలో మంగళవారం కడప నగరంలోని ప్రభుత్వ ఐటిఐలో 'వ్యక్తిత్వ వికాస, కెరీర్ గైడెన్స్' పై అవగాహనా సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ అనుకున్న లక్ష్యాలను చేరుకునేందుకు యువత సామాజిక మాధ్యమాలకు దూరంగా ఉండాలని సూచించారు. ప్రస్తుత టెక్నాలజీని మంచి కోసం వినియోగించుకుంటే సగం విజయం దక్కినట్టే అని తెలిపారు. స్టెప్ సిఇఒ సి. సాయి గ్రేస్ మాట్లాడుతూ పదవ తరగతి తరువాత త్వరగా స్థిరపడాలనుకునే విద్యార్థులు సానుకూల దృక్పథంతో, ఓర్పు సహనంతో వారికి తగ్గ జాబ్ ఓరియంటెడ్ కోర్సులు ఎంచుకొని భవిష్యతు కార్యాచరణ రూపొందించుకొని ముందుకు సాగాలని అన్నారు. యువతకు ఇటువంటి అవగాహనా కార్యక్రమాల వలన ఎంతో ఉపయోగకరమని తెలిపారు. కార్యక్రమంలో సుమారు 210 విద్యార్థులతో పాటు ఐటిఐ అసిస్టెంట్ డైరెక్టర్ రత్న రాజు, స్టెప్ సిబ్బంది పాల్గొన్నారు..


ఉర్దూ విద్యాభివృద్ధికి కృషి

కడప అర్బన్ : రాష్ట్రంలో ఉర్దూ మీడియం విద్యా సంస్థల పరిరక్షణకు, అభివృద్ధికి కృషి చేయడం అభినందనీయమని ఉపముఖ్యమంత్రి అంజాద్‌బాషా పేర్కొన్నారు. రాష్ట్ర ఉర్దూ టీచర్స్ అసోసియేషన్ , ఆంధ్రప్రదేశ్ (రూట ఏపి) డైరీని తన కార్యాలయంలో మంగళవారం ఆయన ఆవిష్కరించారు. కార్యక్రమంలో రూట డైరీ కమిటీ చైర్మన్ హాజీ అబ్దుల్ హకీమ్ సాహెబ్ , రూట వ్యవస్థాపకులు సయ్యద్ హిదాయతుల్లా, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సయ్యద్ ఇక్బాల్, మాను పాలిటెక్నిక్ ప్రిన్సిపల్ డాక్టర్ అబ్దుల్ ముఖసిత్ ఖాన్, డైరీ కమిటీ కో - చైర్మన్ సయ్యద్ సీరాజుద్దీన్, రూట రాష్ట్ర నాయకులు సత్తార్ ఫైజీ, ముహమ్మద్ అయ్యూబ్, అఫ్జల్ బాషా, ఫకృద్దిన్ , జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు ముహమ్మద్ ఇర్షాద్ , జాకీర్, మాజీ కార్పొరేటర్ జమాల్ వలీ, జుబేర్, నగర శాఖ కార్యదర్శి హిఫాజతుల్లా, అర్షద్, అధ్యాపకులు సికిందర్, ఖాజ మైనుద్దీన్ పాల్గొన్నారు.

నేతాజీ ఆశయాలతో యువత 'ఉక్కు' కోసం ఉద్యమించాలి

ప్రజాశక్తి-కడప అర్బన్/కడప

స్వాతంత్ర్య సమరయోధుడు, మరణం లేని మహనీయుడు నేతాజీ సుభాష్ చంద్రబోస్ ఆశయ సాధనలో కడప ఉక్కు కోసం యువత ఉద్యమి ంచాలని డివైఎఫ్ఐ, ఎస్ఎఫ్ఐ నాయ కులు తెలిపారు. నేతాజీ సుభాష్ చంద్ర బోస్ జయంతి సందర్భంగా ఎస్ఎఫ్ఐ కార్యాలయంలో నేతాజీ చిత్రపటానికి నివాళి అర్పి ంచారు. ఈ సందర్భంగా డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి వీరనాల.శివకుమార్, ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి గండి.సునీల్ కుమార్, ఎస్ఎఫ్ఐ మాజీ రాష్ట్ర సహాయ కార్యదర్శి సగిలి.రాజేంద్ర ప్రసాద్ మాట్లాడుతూ దేశ స్వాతంత్ర్య పోరాటంలో నేతాజీది చెరగని ముద్ర అన్నారు. యువతకు ఆదర్శమూర్తి అన్నారు.నాడు యువతకు స్వాతంత్ర్య పోరాటంలో నాకు రక్తాన్ని ఇవ్వండి మీకు స్వాతంత్ర్యాన్ని ఇస్తానని ఉవ్వెత్తున ఉత్తేజాన్ని ఇచ్చి పోరాటాలలో యువతను భాగస్వామ్యం చేశాడు అన్నారు. కార్యక్రమంలో డివైఎఫ్ఐ నగర అధ్యక్ష, కార్యదర్శులు షేక్. షాకీర్, డి.ఎం.ఓబులేసు పాల్గొన్నారు. **కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో..** నేతాజీ సుభాష్ చంద్రబోస్ జయంతిని పురస్కరించుకొని మంగళవారం జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాల యంలో పిసిసి రాష్ట్ర కార్యదర్శి చీకటి చార్లెస్ అధ్యక్షతన, పార్టీ నగర అధ్యక్షులు విష్ణు ప్రీతంరెడ్డి ఆధ్వర్యంలో సుభాష్ చంద్రబోస్ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివా ళులర్పిం చారు. కార్యక్రమంలో కార్మిక విభాగం రాష్ట్ర అధ్యక్షులు చెప్పలి పుల్లయ్య, మహిళా విభాగం రాష్ట్ర ఉపాధ్యక్షులు శ్యామలాదేవి, జిల్లా సెక్రెటరీ పి. నాగరాణి, బీసీ చైర్మన్ కుల్లయప్ప, జిల్లా యూత్ ఉపాధ్యక్షులు మధు రెడ్డి, మైనార్టీ నాయకులు అబ్దుల్ , హ్యూమన్ రైట్స్ జిల్లా జిల్లా అధ్యక్షులు పాలగిరి శివ, ప్రసన్న, డబ్బు చంద్ర, రఫీక్, అఖిల్, ఆనంద్ పాల్గొన్నారు. **ఆర్ట్స్ కళాశాలలో..** దేశ స్వాతంత్ర ఉద్యమంలో నేతాజీ సుభాష్ చంద్రబోస్ కీలక పాత్ర పోషించారని కడప ప్రభుత్వ పురుషుల కళాశాల (స్వయం ప్రతిపత్తి) ప్రిన్సిపల్ డాక్టర్ జి. రవీంద్రనాథ్ అన్నారు. మంగళవారం కళాశాల ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్లు డాక్టర్ అంకాల నాగరాజు ఆధ్వర్యంలో నేతాజీ సుభాష్ చంద్ర బోస్ 127వ జయంతి ఉత్సవం పరాక్రమ్ దివస్ ను ఘనంగా నిర్వహించారు. చంద్రబోస్ చిత్రపటానికి పూలమాల వేసి ఘన నివాళులు అర్పించారు. కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ పిఒ లు శివరామకృష్ణ, డాక్టర్ లీలా వర్ధిని, వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ రమేష్, చరిత్ర అధ్యాపకురాలు శ శివ పార్వతి, విద్యార్థులు పాల్గొన్నారు.



నేతాజీ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న నాయకులు


బాధితుడికి ఆర్థిక సాయం అందిస్తున్న వరలక్ష్మి

బాధితుడికి ఆర్థిక సాయం

ప్రజాశక్తి-ఓబులవారిపల్లి

మండలంలో గాదెల పంచాయితీ కొత్తపల్లి దళితవాడకు చెందిన పోలి శ్రీనివాసులుకు కాలేయ సంబంధిత వ్యాధితో చికిత్స పొందుతున్నాడు. విషయం తెలుసుకున్న ముక్కా రూపానందరెడ్డి ఫౌండేషన్ అధినేత రూపా నందరెడ్డి సతీమణి ముక్కా వరలక్ష్మి వైద్యం కోసం రూ.30 వేల ఆర్థిక సాయం చేసి దాతృత్వాన్ని చాటుకున్నారు. ఆపదలో ఉన్నవారిని గుర్తించి ఆర్థికంగా ఆదుకుంటున్న ముక్కాఫౌండేషన్ సేవలు అభినందనీయమని అన్నారు. కార్యక్రమంలో లక్ష్మమ్మ, వెంకట సుబ్బమ్మ, వెంకటమ్మ పాల్గొన్నారు.


నేతాజీ చిత్రపటానికి నివాళి అర్పిస్తున్న వాకర్స్ సభ్యులు

ఘనంగా నేతాజీ జయంతి

ప్రజాశక్తి-బి.కొత్తకోట

ఆజాద్ హింద్ ఫౌజ్ వ్యవస్థాపకులు నేతాజీ సుభాష్‌చంద్రబోష్ జయంతిని పురస్కరించుకొని పట్టణంలోని వాకర్స్ ప్రాంగణంలో పరాక్రమ దివస్‌ను ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా యన్.క్రిష్ణారెడ్డి మాట్లాడుతూ జైహింద్ నినాద సృష్టికర్త, దేశ స్వాతంత్ర్యం కోసం 11సార్లు జైలుకెళ్ళి, దేశ, విదేశాల్లో ఉన్న దాదాపు 40 వేల మందితో ఆజాద్ హింద్ ఫౌజ్ స్థాపించి పోరాటం చేసిన మహనీయుడు సుభాస్ చంద్రబోస్ అని కొనియాడారు. కార్యక్రమంలో యన్.క్రిష్ణారెడ్డి, నాగ భూషణం, సకలా ప్రభాకర్, ఓలేటి ప్రసాద్,కె.ఈశ్వరప్ప, రాజశేఖర్, మేడా సత్యనారాయణ పాల్గొన్నారు.

25న జిల్లా స్థాయి కబడ్డీ పోటీలు

ప్రజాశక్తి-నందలూరు

ఎమ్మెల్యే మేడా వెంకట మల్లికార్జునరెడ్డి పుట్టినరోజు సందర్భంగా ఈనెల 25న ఉమ్మడి జిల్లా స్థాయిలో కబడ్డీ పోటీలను ఎస్‌టిఖాన్ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో అరవపల్లి జడ్‌పి క్రీడా మైదానంలో నిర్వహిస్తున్నట్లు ట్రస్ట్ నిర్వాకులు సయ్యద్‌అమీర్, కరీముల్లా ఖాన్‌లు పేర్కొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కబడ్డీ పోటీలలో గెలుపొందిన విజేతలకు మొదటి బహుమతిగా రూ.10వేలు, రెండవ బహుమతిగా రూ.7 వేలు, మూడవ బహుమతిగా రూ.5 వేలు, నాలుగవ బహుమతిగా రూ.3 వేలు ముఖ్య అతిథులుగా ఎంపిపి మేడా విజయభాస్కర్‌రెడ్డి, జడ్పిటిసి గడికోట ఉషా వెంకట సుబ్బారెడ్డి, సర్పంచ్ జంబు సూర్యనారాయణ, ఎజిపి సమీవుల్లాఖాన్, సయ్యద్ అమీర్, సయ్యద్ జుల్ఫికర్, నాగరాజుల చేతులు మీదుగా గెలుపొందిన విజేతలకు బహుమతులు అందజేస్తామని అన్నారు. 24వ తేదీలోపు పోటీలో పాల్గొనేవారు జట్టు పేర్లు నమోదు చేసుకోవాలని అన్నారు. ఆర్గనైజర్లుగా పల్లె గ్రీస్మంత్‌రెడ్డి, ఉమ్మడిశెట్టి సుధాకర్, వ్యవహరిస్తారన్నారు. మరిన్ని వివరాలకు 9000527227 నంబర్‌ను సంప్రదించాలని కోరారు.

బదిలీపై వెళ్లిన ఎస్‌ఐకు సన్మానం

ప్రజాశక్తి-కలకడ

బదిలీపై వెళ్లిన ఎస్‌ఐకు పోలీసు సిబ్బంది ఘనంగా సన్మాన కార్యక్రమం నిర్వహించారు.మండల కేంద్రమైన కలకడ పోలీస్ స్టేషన్‌లో సిఐ నాగేంద్ర ఆధ్వర్యంలో ఎస్‌ఐగా విధులు నిర్వహిస్తున్న ఎస్ఐ తిప్పేస్వామి బదిలీపై వెళ్లడంతో పోలీస్ సిబ్బంది తిప్పేస్వామిని పూలమాలలు, దుశ్శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా సన్మాన గ్రహీత ఎస్ఐ తిప్పేస్వామి మాట్లాడుతూ పోలీస్ సిబ్బంది గత కొన్ని రోజులుగా నాకు ఎలాగ సహకరించారో ప్రస్తుతం బాధ్యతలు స్వీకరించిన ఎస్ఐ రామకృష్ణారెడ్డిని కూడా సహకరించి మంచి పేరు ప్రతిష్టలు తెచ్చుకోవాలని సూచించారు. కార్యక్రమంలో ఎస్ఐ రామకృష్ణారెడ్డి, ఎఎస్ఐ బాలకృష్ణ, హెడ్ కానిస్టేబుల్ హరిబాబు, రమేష్ కుమార్, సునీల్ శశి కుమార్, హోంగార్డులు పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.


కులగణనను పరిశీలిస్తున్న కమిషనర్ మనోహర్

పకడ్బందీగా కులగణన

- కమిషనర్ పి.ఆర్.మనోహర్ సూచన

ప్రజాశక్తి-బి.కొత్తకోట

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన కుల జనగణను పకడ్బందీగా నిర్వహించాలని వార్డు సచివాలయ సిబ్బంది, వాలంటీర్లకు పి.ఆర్.మనోహర్ సూచించారు. పట్టణంలో జరుగుతున్న కుల జనగణనను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా కమిషనర్ మనోహర్ మాట్లాడుతూ కుల జనగణన చేసే సమయంలో వారి పేర్లు, వ్యక్తిగత వివరాలు సరిగ్గా పొందుపరచాలన్నారు. ప్రజల సమస్యలను నివృత్తి చేయాలన్నారు.ప్రభుత్వం నిర్దేశించిన గడువులోగా ఈ కుల జనగణనను పూర్తిచేయాలని సూచించారు.

లోపాలు మీలో పెట్టుకొని షర్మిలను విమర్శించడం అన్యాయం : కాంగ్రెస్

ప్రొద్దుటూరు : జగన్ పాలనలోని లోపాలను విస్మరించి పిసిసి అధ్యక్షు రాలు షర్మిలను విమర్శించడం ఎమ్మెల్యే రాచమల్లుకు తగదని కాంగ్రెస్ పార్టీ ఇన్‌ఛార్జి నజీర్‌అహ్మద్ అన్నారు. స్థానిక కల్యాణమండంలో మంగళవారం ఏర్పాటు చేసిన విలేక రుల సమావేశంలో ఆయన మాట్లా డుతూ తండ్రి మృతదేహాన్ని పక్కన పెట్టుకొని ముఖ్యమంత్రి పదవి కోసం సంతకాల సేకరణకు ఆరాటపడింది జగన్ కాదా అని ప్రశ్నించారు. సంక్షేమం, అభివృద్ధి రెండూ సమపాళ్లలో ఉంటేనే మంచి పాలన అనిపిం చుకుంటుందని షర్మిల అన్నట్లు కనిపించలేదాన్నారు. ఆర్‌బికెలు, సమగ్ర రెత్తు ప్రయోగశాలలతోనే అభివృద్ధి జరగదని వీటితో పాటు సాగునీటి ద్వారా పంటలు పండాలన్నారు. యువతకు ఉద్యోగాలు రావాలన్నారు.

జాబ్‌మేళాలో 34 మంది ఎంపిక

చాపాడు :ఆంధ్రప్రదేశ్ నైపుణ్యాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో మంగళవారం నిర్వహించిన జాబ్‌మేళాలో ఉద్యోగాలకు 34 మంది ఎంపికయ్యారు. మైదుకూరు శ్రీ వెంకటేశ్వర డిగ్రీ కళాశాలలో జరిగిన ఈ జాబ్‌మేళాలో అతిథిగా కళాశాల కరస్పాండెంట్ దుగ్గిరెడ్డి ఓబులరెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న జాబ్‌మేళాలను నిరుద్యోగ యువత సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ప్రతి నెల మొదటి శుక్రవారం, మూడవ మంగళవారం రోజుల్లో జిల్లాలో ఏదోక నియోజకవర్గంలో జాబ్ మేళాలు నిర్వహిస్తారని పేర్కొన్నారు. కళాశాలలో నిర్వహించిన జాబ్‌మేళాకు 96 మంది నిరుద్యోగులు హాజరుకాగా.. ముత్తూట్ ఫైనాన్స్, నవత ట్రాన్స్‌పోర్ట్, ఎయిల్ డిక్షన్ కంపెనీలు 34 మందిని ఎంపిక చేశాయి.

ప్రజల చెంతకే మెరుగైన వైద్య సేవలు : ఎంపిడిఒ

ప్రజాశక్తి-నిమ్మనపల్లి

ప్రజల ఆరోగ్యమే ప్రభుత్వ ధ్యేయమని ఎంపిడిఒ శేషగిరిరావు, మెడికల్ ఆఫీసర్ డాక్టర్ రమేష్‌బాబు పేర్కొన్నారు. మంగళవారం వెంగంవారిపల్లి సచివాలయం పరిధిలో రెండవ దశ జగనన్న ఆరోగ్య సురక్ష ప్రత్యేక వైద్య శిబిరాన్ని స్థానిక సర్పంచ్ జి.శ్రీవాణి నవీన్, సింగల్ విండో అధ్యక్షులు రెడ్డిశేఖర్ రెడ్డి, వైసిపి సీనియర్ నాయకులు ఆర్.ఐ.రమణారెడ్డి లతో కలిసి వారు ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రజలకు మెరుగైన ఆరోగ్యాన్ని అందించాలని తలపెట్టిన జగనన్న ఆరోగ్య సురక్ష మొదటి దశ కార్యక్రమం ప్రజలకు ఎంతగానో ఉపయోగపడిందని. ప్రజలకు వైద్య సేవలు అందించడానికి మరోసారి జగనన్న ఆరోగ్య సురక్ష ప్రత్యేక వైద్య శిబిరాలను నిర్వహిస్తున్నామని చెప్పారు. గ్రామీణ ప్రాంతాల్లో అనారోగ్యంతో బాధపడుతున్న ప్రజలు వైద్య సేవలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. మంగళవారం నిర్వహించిన వైద్య శిబిరానికి వివిధ ఆరోగ్య సమస్యలతో బాధపడుతున్న 283 మంది వైద్య సేవలు పొందడం జరిగిందన్నారు. ఇందులో 108 మందికి ప్రత్యేక వైద్య పరీక్షలను నిర్వహించినట్లు తెలిపారు. వీరందరికీ అవసరమైన మందులను


రోగులను పరీక్షిస్తున్న వైద్య సిబ్బంది

పంపిణీ చేసినట్లు తెలిపారు. ప్రతి ఒక్కరూ జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కార్యక్రమంలో డాక్టర్ సాయిప్రణీత్, డాక్టర్ రామాంజనేయులు నాయక్, ఇతర వైద్య బృందం, వైసిపి నాయకులు నవీన్, ఎంఎల్‌హెచ్‌పి లు, పంచాయతీ కార్యదర్శులు వెంకటరమణారెడ్డి, సచివాలయ ఉద్యోగులు, వాలంటీర్లు పాల్గొన్నారు.

బిసిల సంక్షేమం టిడిపితోనే సాధ్యం


మాట్లాడుతున్న గాజుల ఖాదర్‌బాషా

ప్రజాశక్తి-రామాపురం

బిసిల సంక్షేమం టిడిపితోనే సాధ్యమని రాజంపేట టిడిపి పార్లమెంటరీ బిసి సెల్ అధ్యక్షుడు సురేంద్ర యాదవ్, టిడిపి రాష్ట్ర కార్యదర్శి గాజుల ఖాదర్‌బాషాలు పేర్కొన్నారు. రాయచోటి టిడిపి ఇన్‌ఛార్జి రమేష్ కుమార్ రెడ్డి ఆదేశాల మేరకు మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ రమేష్‌రెడ్డి స్వగృహంలో మంగళవారం టిడిపి బిసి జయహో సభ కార్యక్రమాన్ని నిర్వహిం చారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దివంగత మాజీ ముఖ్య మంత్రి ఎన్‌టిఆర్ బిసిలలో రాజకీయ చైతన్యాన్ని తీసుకురావడానికి స్థానిక సంస్థల ఎన్నికలలో రిజర్వేషన్లు కల్పించారని అన్నారు. అనంతరం చంద్ర బాబు నాయుడు ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు బిసి సంక్షేమం కోసం, వారి అభివృద్ధి కోసం అనేక పథకాలను ప్రవేశపెట్టి అమలు చేశారన్నారు. ప్రస్తుత వైసిపి ప్రభుత్వం బిసిలకు చేసింది శూన్యమని తెలిపారు. వైసిపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుంచి రాష్ట్రవ్యాప్తంగా అనేకమంది బిసి నాయ కులపై దాడులు చేసి వారిపై అక్రమ కేసులు బనాయించి వారిని చిత్రహిం సలకు గురి చేశారని పేర్కొన్నారు. కార్యక్రమంలో రాజంపేట పార్లమెంటరీ ఉపాధ్యక్షుడు దివ్య కుమార్ రెడ్డి, రాయచోటి టిడిపి బిసి అధ్యక్షులు వాసు, రామాపురం మండల క్లస్టర్ ఇన్‌ఛార్జి చింత పిచ్చుల రామకృష్ణగౌడ్, మైనార్టీ నాయకుడు మహ బూబ్‌బాషా, టిడిపి నాయకులు భవనం వెంకటరామిరెడ్డి, సురేంద్ర, హరిప్రసాద్, తెలుగుయువత అధ్యక్షుడు నాగ భూషణ్ రెడ్డి, మైనార్టీ అధ్యక్షుడు అజం పాల్గొన్నారు.

ఘనంగా నారా లోకేష్ జన్మదిన వేడుకలు

ప్రజాశక్తి-మదనపల్లి

నియోజకవర్గ టిడిపి ఇన్‌ఛార్జి దొమ్మలపాటి రమేష్ ఆధ్వర్యంలో నారాలోకేష్ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. కేక్‌కట్ చేసి అందరికి పంచిపెట్టారు. కార్యక్రమంలో పటాన్ ఖాదర్ ఖాన్, ఎస్.ఎ.మస్తాన్, రాటకొండ మధుబాబు, బద్దెల రాజన్న వంటి కొండరెడ్డప్ప, రామచంద్రనాయుడు, విజయమ్మ, గండికోట గణేష్, విద్యాసాగర్, రామమూర్తి, నాగరాజా పాల్గొన్నారు. **రామాపురం :** మండలం లోని బండపల్లి ప్రేమాలయం వృద్ధాశ్రమంలో ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ పుట్టినరోజు సందర్భంగా టిడిపి నియోజ కవర్గ నేత మండిపల్లి రాంప్రసాద్‌రెడ్డి అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. వృద్ధులతో కలిసి ఆయన సహ పంక్తి భోజనం చేశారు. **ములకలచెరువు :** తంబళ్లపల్లి టిడిపి నేత జయచంద్రరెడ్డి ఆధ్వర్యంలో నారా లోకేష్ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మూడు రోజుల కూడలిలో భారీ ఎత్తున బాణ సంచా పేల్చి అనంతరం 41 కిలోల కేక్ కోసినాయకులు కార్యకర్తలుపంచిపెట్టారు. కార్యక్రమానికి సీనియర్ టిడిపి నాయకులు టీఎం ఎస్‌పి మాజీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు కట్టా దొరస్వామి నాయుడు, మంత్రి గిరిధర్ రెడ్డి, మార్కిరి ఆంజనేయ రెడ్డి, పట్టా చంద్రమోహన్ రెడ్డి, కే నరసింహారెడ్డిలు పాల్గొన్నారు. **రాజంపేట అర్బన్** :విద్యానగర్‌లోని గంటానరహరి ఆధ్వర్యంలో పాత బస్టాండుకు సమీపంలోని జాతీయ రహదారిలో గల ఎన్‌టిఆర్ విగ్రహం వరకు భారీ ర్యాలీ నిర్వహించి అక్కడ ఒక లారీలో ఏర్పాటు చేసిన భారీ కేకు కోసి అభిమానుల మధ్య వేడుక చేసుకున్నారు. **చమర్తి ఆధ్వర్యంలో..** టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ బాబు పుట్టినరోజు వేడుకలు టిడిపి రాజంపేట పార్లమెంటు అధ్యక్షులు చమర్తి జగన్మోహన్ రాజు ఆధ్వర్యంలో అభిమానులు కార్యకర్తల మధ్యన కేకు కోసి సంబరాలు జరుపుకున్నారు. అనంతరం ఏర్పాటు చేసిన మెగా రక్తదాన శిబిరంలో సుమారు 300 మంది దాతలు పాల్గొని రక్తదానం చేశారు. కార్యకర్తలు, అభిమానులు, నియోజకవర్గ ప్రజలకు ఏర్పాటు చేసిన భారీ అన్నదాన కార్యక్రమాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకున్నారు. కార్యక్రమంలో టిడిపి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. **పెనగలూరు :** టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ పుట్టినరోజు వేడుకలను టిడిపి మండల అధ్యక్షులు ఎంజెర్ల నారాయణరెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించారు. అభిమానులు కార్యకర్తలు కేక్ కోసి సంబరాలు జరుపుకున్నారు. యువ నాయకుడు లింగం నరేష్, వై ఎస్ ఆర్ డెవలపర్స్ అధినేత కుమా రుడు ఏంజెర్ల సాయికుమార్‌రెడ్డి, విజయభాస్కర్, శివ పాల్గొన్నారు. **రైల్వేకోడూరు :** నారా లోకేష్ జన్మదిన వేడుకలను ముక్కా రూపానందరెడ్డి ఫౌండేషన్ అధినేత ముక్కా రూపానందరెడ్డి తనయుడు ముక్కా సాయి వికాస్‌రెడ్డి ముక్కావారిపల్లి లో తమ గ్రామం లోని తన స్వగృహంలో ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో యర్రబాపు శంకర్‌రెడ్డి ముక్కా రామసుబ్బారెడ్డి, పున్నటి వాసుదేవరెడ్డి, వేణుగోపాల్‌రెడ్డి శ్రీనాథం జగదీశ్వర్‌రెడ్డి, ఉమ్మడి శేఖర్ రెడ్డి, మధుసూదన్‌రెడ్డి, బత్తిన వేణుగోపాల్ రెడ్డి, ముక్కా రజనీకాంత్‌రెడ్డిలు పాల్గొన్నారు. **వీరబల్లి :** టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ జన్మదిన వేడుకలను తాటిగుట్ల శ్రీధర్‌రెడ్డి ఆధ్వర్యంలో భారీ కేక్ కోసి బాణా సంచా కాల్చి అభిమానుల మధ్య ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలోరమేష్, వెంకటేష్ నాయుడు, అంజి, గిరిబాబు, కిషోర్, భాస్కర్, రామచంద్ర, హరి జయచంద్రరెడ్డి ,శేఖర్, మురళీ రెడ్డి పాల్గొన్నారు.


రాజంపేట :రక్తదాన శిబిరంలో జగన్మోహన్‌రాజు


పెనగలూరు : కేక్ కట్ చేస్తున్న యువకులు

బిసి కమిషన్ మెంబర్‌గా శేషా చలపతినాయుడు


ఎంపీ మిథున్‌రెడ్డికి పుష్పగుచ్ఛం అందిస్తున్న శేషాచలపతి నాయుడు

ప్రజాశక్తి-మదనపల్లి

ఆంధ్రప్రదేశ్ బిసి కమిషన్ మెంబర్‌గా మదనపల్లె రూరల్ సవరంవారిపల్లెకు చెందిన జన్నే శేషాచలపతినాయుడు నియమితుల య్యారు. రాష్ట్ర ప్రభుత్వం, బిసివెల్ఫేర్ మంగళవారం విడుదల చేసిన ప్రభుత్వ ఉత్తర్వుల్లో హైకోర్టు మాజీ జస్టిస్.ఏ.శంకరనారాయణను బిసి కమిషన్ చైర్‌పర్సన్‌గా నిమిస్తూ డాక్టర్.ఎన్.మారేశ్వరరావు, జన్నేశేషాచలపతి, కుందుర్తి గురవాచారిలను బిసి కమిషన్ సభ్యులుగా నియ మించారు. బ్యాక్ వర్డ్ క్లాసెస్ యాక్ట్-2019 ప్రకారం ఉత్తర్వులు వెలువడిన తేదీ నుంచి మూడేళ్లపాటు సభ్యులు పదవిలో కొనసాగుతారని తెలిపింది. ఈ మేరకు రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి జి.అనంతరాము ఉత్తర్వులు జారీచేశారు. బిసి కమిషన్ చైర్మన్‌తో పాటు సభ్యులకు పబ్లిక్ సర్వీస్ కమిషన్ హోదాతో ప్రభుత్వ సౌకర్యాలు కల్పిస్తారు. బిసి కమ్యూనిటీ పాల ఏకరి కులానికి చెందిన తనను బిసి కమిషన్ మెంబర్ పదవికి ఎంపిక చేసినందుకు సిఎం వైఎస్.జగన్మోహన్‌రెడ్డి, అటవీ, విద్యుత్, గనులు, పర్యావరణశాఖ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, రాజంపేట ఎంపీ పెద్దిరెడ్డిమిథున్ రెడ్డిలకు, జన్నేశేషాచలపతినాయుడు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. తనపై నమ్మకంతో అప్పగించిన బాధ్యతను సమర్థవంతంగా నెరవేర్చి, పదవికి వన్నె తెచ్చేలా కృషిచేస్తానని అన్నారు. పాల ఏకరి కులానికి చెందిన ఉన్నత విద్యావంతుడిని కమిషన్ మెంబర్‌గా అవకాశం కల్పించినందుకు పాల ఏకరి కార్పొరేషన్ చైర్మన్ ఎం.బి.కుమార్‌రాజా, మాజీ చైర్మన్ టి.మురళీధరనాయుడు సిఎం జగన్‌కు కృతజ్ఞతలు తెలిపారు.

క్లాక్ టవర్‌తో ప్రొద్దుటూరుకు ఒరిగేదేమీలేదు

ప్రొద్దుటూరు (పుట్టపర్తి సర్కిల్)

శివాలయం కూడలిలో క్లాక్ టవర్ నిర్మిస్తామని రాజకీయ నాయకులు మాట్లాడుతున్నారని, దీనివల్ల ఒరిగేదేమీలేదని రాయల సీమ పరిరక్షణ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు ములపాకు ప్రతాపరెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. క్లాక్ టవర్ వల్ల ప్రొద్దుటూరు ఏ విధంగా అభివృద్ధి చెందుతుందో చెప్పాలన్నారు. మున్సిపాలిటీకి ఆదాయం వచ్చేలా షాపింగ్ కాంప్లెక్స్ గానీ, ప్రజాస్వామ్యం మీద నమ్మకం ఉంటే ధర్నా చౌక్‌గానీ ఏర్పాటు చేయాలని ఆయన సూచించారు. ప్రొద్దుటూరులో పలుమార్లు ప్రజా ప్రతినిధులు ఇదే స్థలంలో ధర్నాలు, సభలు ఏర్పాటు చేశారని, ప్రజల సమస్యల పరిష్కారం కోసం పోరాటాలు జరిగాయన్నారు. క్లాక్ టవర్ ఏర్పాటు వల్ల ప్రొద్దుటూరు ప్రజలకు, వ్యాపారులకుగానీ ఎలాంటి ప్రయోజనం లేదన్నారు.

లాభాల బాటలో కూరగాయల సాగు

ప్రజాశక్తి - చాపాడు

మండల పరిధిలోని కుందూ, కెసి కాలువ, బోరు బావుల నీటి ఆధారంతో రబీ సీజన్‌లో సాగుచేసిన బెండ, కాకర, చిక్కుడు పంటలతో లాభాలు వస్తున్నాయని రైతులు పేర్కొంటున్నారు. మండల పరిధిలోని సీతారామపురం, చాపాడు, నరహరిపురం, పల్లవోలు, జడ్డిగారి కొట్టాల గ్రామాల పరిధిలో బీర, వంకాయ, కాకర, బెండ, దొండ వంటి పంటలను రైతులు అధికంగా సాగు చేపట్టారు. ఎకరాకు కోతకు రెండు టన్నుల వరకు దిగుబడి వస్తుందని, మూడు నాలుగు రోజులకు ఒకసారి దిగుబడి వస్తుందని సూచిస్తున్నారు. కిలో రూ.30 ప్రకారం హైదరాబాదు, నెల్లూరు, తిరుపతి వంటి ప్రాంతాలకు ఎగుమతులు చేపడుతున్నారు. వ్యాపారులే పంటపొలాల వద్దకు వచ్చి కొనుగోలు చేసి తీసుకెళ్తున్నారు. రైతులే పంటను తరలిస్తే మరో రెండు రూపాయలు అదనంగా చెల్లిస్తున్నట్లు తెలుస్తోంది. కూరగాయల ఎకర సాగుకు రూ.50వేల వరకు ఖర్చులు అవుతున్నాయని రైతులు పేర్కొంటున్నారు. ఆ తర్వాత ఎరువులు, పురుగుమందుల వాడకం బట్టి మరింత ఖర్చులు అవకాశం ఉందని సూచిస్తున్నారు. పది రోజులుగా ఎండ దెబ్బకు పంట ఎండుతోందని రైతులు పేర్కొంటున్నారు. కర్రలపైన బీర, కాకర సాగు చేపట్టడం వలన కాయలు పొడవుగా ఏర్పడి మంచి దిగుబడి వస్తుందని రైతులు పేర్కొంటున్నారు. సీతారామపురం గ్రామ


చాపాడు వద్ద సాగులో బెండ పంట

పరిధిలో అధికంగా 40 ఎకరాలు మండల పరిధిలో వివిధ గ్రామాల్లో 60 ఎకరాల్లో కూరగాయల పంటలు సాగు చేపట్టారు. అట్టపెట్టెలలో బీరకాయ, కాకర, వంకాయలను పేర్చి ఇతర ప్రాంతాలకు రవాణా చేస్తున్నారు. వరి, పసుపు వంటి పంటల స్థానంలో కూరగాయలు సాగు చేపట్టడంతో మంచి ఫలితాలు వస్తున్నాయని రైతులు పేర్కొంటున్నారు.


కులగణన సర్వేలో వాలంటీర్లు, సచివాలయ సిబ్బంది

కులగణనకు సర్వర్ కష్టాలు

ప్రజాశక్తి-పుల్లంపేట

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న కుల గణన సర్వేకు సర్వర్ కష్టాలు తప్పడం లేదు. రాష్ట్ర ప్రభుత్వం ఈ నెల 19 నుంచి కుల గణన సర్వే ప్రారంభించి 28వ తేదీ లోపల సర్వేను పూర్తి చేయాలని ఆదేశాలు జారీ చేసింది. సచివాలయ సిబ్బందితో పాటు వాలంటీర్లు లక్ష్యాన్ని అధికమించేందుకు నాన తండాలు పడుతున్నారు. పగటిపూట సర్వర్ పనిచేయకపోవడంతో ఉన్నతాధికారుల ఒత్తిళ్ల భయంతో తమకు ఇచ్చిన లక్ష్యాన్ని పూర్తిచేయాలని క్షేత్రస్థాయి సిబ్బంది సమయానికి మించి పని చేస్తున్నారు. సర్వర్ సక్రమంగా పనిచేయక పోవడంతో అవస్థలు పడుతున్నామని సిబ్బంది ఆవేదన చెందు తున్నారు. గతంలో కులగణన సర్వేను రాష్ట్ర ప్రభుత్వం ఉపాధ్యాయులకు అప్పగిం చడంతో వారి నైపుణ్యంతో సమర్థ వంతంగా పని చేసి లక్ష్యాన్ని అధిగమించే వారు. అనుభవం లేని వాలంటీర్లు, సచివాలయ సిబ్బందికి బాధ్యత అప్పగిం చడంతో అవగాహన లేమితో ఇబ్బందులను ఎదుర్కొంటూనే విధులు నిర్వహిస్తున్నారు.


పాఠశాలలో మరుగుదొడ్లను పరిశీలిస్తున్న ఎంఇఒ

మెరుగైన వసతులు కల్పించండి : ఎంఇఒ

ప్రజాశక్తి-బి.కొత్తకోట

విద్యార్థులకు నాణ్యమైన విద్యతోపాటు మెరుగైన వసతులు కల్పించాలని బి.కొత్తకోట మండల విద్యాశాఖ అధికారి రెడ్డి శేఖర్ ఆదేశించారు. మంగళవారం పట్టణంలోని భారత్ ఇంగ్లీష్ మీడియం పాఠశాలను ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. విద్యార్థుల, ఉపాధ్యాయుల హాజరు పట్టికను పరిశీలించారు.ఈ సందర్భంగా ఎంఇఒ మాట్లాడుతూ విద్యార్థులకు మంచి విద్యా బోధన అందించాలని, పాఠశాలను, మరుగుదొడ్లను పరిశుభ్రంగా ఉంచి వారి ఆరోగ్యానికి ప్రాధాన్యత ఇవ్వాలని తెలిపారు. ఫీజుల వసూళ్ల విషయంలో విద్యార్థులపై ఒత్తిడి తీసుకురాకూడదని సూచించారు. విద్యార్థులకు కల్పిస్తున్న సౌకర్యాలపై ఆయన సంతృప్తి వ్యక్తం చేశారు.

వైసిపి మైనార్టీ సెల్ అధ్యక్షులుగా బావాజీ

ప్రజాశక్తి-తంబళ్లపల్లి

వైసిపి మండల మైనార్టీ సెల్ అధ్యక్షులుగా కోసువారిపల్లెకు చెందిన ఎం. బావాజీ, వైఎస్ఆర్ సేవాదళ్ విభాగం అధ్యక్షులుగా కోటకొండకు చెందిన రెడ్డికుమార్‌లను నియమిస్తూ ఎమ్మెల్యే పెద్దిరెడ్డి ద్వారకనాథ్ రెడ్డి నియామక పత్రాలు అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వైసిపి అభివృద్ధికి రానన్న ఎన్నికల్లో విజయం సాధించేందుకు తమ వంతు కృషి చేస్తామన్నారు. నియామకానికి కృషి చేసిన ఎమ్మెల్యే ద్వారకనాథ్‌రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు.

ప్రొద్దుటూరు కోర్టుకు హాజరైన బండ్ల గణేష్

ప్రజాశక్తి - ప్రొద్దుటూరు

సినీ నిర్మాత బండ్ల గణేష్ మంగళవారం ప్రొద్దుటూరు కోర్టుకు హాజరయ్యారు. ప్రొద్దుటూరుకు చెందిన సినీ ఫైనాన్సియర్స్ పలువురి దగ్గర అప్పులు తీర్చలేక చెక్‌బౌన్స్ కేసులో గణేష్ నిందితుడిగా ఉన్న విషయం తెలిసిందే. ఈ కేసులో పలు దఫాలు కోర్టుకు ఆయన హాజరయ్యారు. దాదాపు 20మంది వద్ద రూ.కోట్లల్లో అప్పు తీర్చాల్సి ఉందని సమాచారం. ఒక్కొక్కటిగా పరిష్కరించుకుంటూ వస్తున్నట్లు తెలిసింది. ఈ సందర్భంగా బండ్ల గణేష్ మీడియాతో మాట్లాడేందుకు విముఖత వ్యక్తం చేశారు.

చేతి రాతపై అవగాహన

ప్రజాశక్తి - చాపాడు

జాతీయ చేతిరాత దినోత్సవం పురస్కరించుకొని మంగళవారం అమ్మ సేవా సమితి ఆధ్వర్యంలో మైదుకూరు జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ముఖ్యఅతిథిగా ప్రముఖ చేతిరాత నిపుణురాలు రేఖ విద్యార్థులకు చేతిరాత వల్ల కలిగే ప్రయోజనాలను, మెలకువలను వివరించారు. రాబోయే కాలం జరిగే పరీక్షల్లో సరైన సమాధానం రాసిననూ చేతిరాత స్పష్టంగా లేకపోతే మార్కులను కోల్పోయే ప్రమాదం ఉందన్నారు. ప్రతిరోజూ చేతిరాతలో సాధన చేస్తే ఉత్తమ మార్కులు సాధించవచ్చున్నారు. ఈ సందర్భంగా విద్యార్థులకు చేతిరాతలో పోటీలు నిర్వహించి ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు రమాదేవిచే బహుమతులను ప్రదానం చేశారు. కార్యక్రమంలో వాగ్దాడం శివశంకర్, నేస్తం సేవా సంస్థ కోగటం కొండారెడ్డి, పాఠశాల ఉపాధ్యాయులు సూర్యనారాయణరెడ్డి, పద్మావతి, రమాదేవి, పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

అర్హులందరికీ సంక్షేమ పథకాలు : ఎమ్మెల్యే

ప్రజాశక్తి - ఎర్రగుంట్ల

కులమతాలకు అతీతంగా అర్హులైన ప్రతి ఒక్కరికీ వైసిపి ప్రభుత్వం సంక్షేమ పథకాలు అందించిందని జమ్మలమడుగు ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి అన్నారు. స్థానిక నగర పంచాయతీ పరిధిలోని నాలుగవ కౌన్సిల్ వారులో మంగళవారం నిర్వహించిన గడపగడపకూ మన ప్రభుత్వం కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. వార్డులోని ప్రతి గడపకు తిరుగుతూ సంక్షేమ పథకాలు అమలుపై ప్రజలను అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ హర్షవర్ధన్‌రెడ్డి, జడ్పిటిసి బాలయ్య, వార్డు ఇన్‌ఛార్జి చంద్రఓబుల్ రెడ్డి, పార్టీ నాయకులు పాల్గొన్నారు.

అవసరమైన మందులు ఇవ్వాలి : డిఎంహెచ్ఒ

ప్రజాశక్తి - ఎర్రగుంట్ల

ప్రజలకు అవసరమైన మందులు ఇవ్వాలని డిఎం హెచ్ఒ నాగరాజు వైద్య సిబ్బందికి సూచించారు. మం డల పరిధిలోని పెదన పాడు గ్రామ సచివాలయ పరిధిలో మంగళవారం నిర్వహించిన జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని నాగరాజు తనిఖీ చేశారు. ఈ సందర్భంగా వైద్యులకు పలు సూచనలు చేశారు. జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన ప్రజలను కోరారు. కార్యక్రమంలో ఎంపిడిఒ భాగ్యలక్ష్మి, ఇఒపిఆర్‌డి రంతుల్లయ్య, ఎర్రగుంట్ల పిహెచ్‌సి వైద్యులు జ్యోత్స్న, ప్రియాంక, ప్రత్యేక వైద్యులు మహేష్, శ్రీవిద్య, సూపర్వైజర్ ఓబులేసు, వైద్య, సచివాలయ సిబ్బంది, ప్రజలు పాల్గొన్నారు.

క్రైం కార్నర్

30 లీటర్ల నాటుసారా స్వాధీనం

ప్రజాశక్తి-నిమ్మనపల్లి

నాటుసారా విక్రయిస్తున్న వ్యక్తిని అరెస్టు చేసినట్లు హెడ్ కానిస్టేబుల్ శివరామకృష్ణ తెలిపారు. పోలీసులు తెలిపిన వివరాల మేరకు..మండలంలోని నిమ్మనపల్లి పంచాయతీ గంగాపురం పల్లెకు చెందిన చెంజి నారాయణ(60) గంగాపురంపల్లె సమీపంలో నాటు సారాను తీసుకువచ్చి విక్రయిస్తున్నటు సమాచారం అందిందన్నారు. ఆ సమాచారం మేరకు నాటుసారా విక్రయ స్థావరంపై దాడి చేసి నారాయణను అదుపులోకి తీసుకొని, అతని వద్ద నుంచి భారీ మొత్తంలో 30 లీటర్ల నాటు సారాను స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. నిందితుడిపై కేసు నమోదు చేసి రిమాండ్‌కు తరలించినట్లు తెలిపారు. మండలంలో నాటుసారా తయారీ, రవాణా, విక్రయాలకు పాల్పడే వారి పై కఠిన చర్యలు తప్పవన్నారు.